WWW.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
2-1-2026



## సీఎం రేవంత్‌కు మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నూతన సంవత్సర సందడి ఉప్పొంగింది. నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన వేళ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన ఛాంబర్‌లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.



4

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ జితేష్



రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అందుకు రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలను జిల్లా కలెక్టర్ జితేష్ గురువారం ఐడీఓసి కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు.

2

### ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కట్టుబాటుగా పాటించాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ వినియోగిం చాల ని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదనే అంశంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

భద్రాద్రి బ్యూరో, మహా



3

## జర్నలిస్టులకు టీజేఎఫ్ అండగా ఉంటుంది

జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టిజెఎఫ్ అండగా ఉంటుందని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోటి ఆదినారాయణ అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం న్యూ ఇయర్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.



5

## రైతులకు సరిపడా యూరియా నిల్వలు

సాగు చేసే రైతులకు సరిపడా యూరియా స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.



7

## ఎమ్మెల్యే పాయంకు శుభాకాంక్షలు

నూతన సంవత్సర సందర్భంగా మణుగూరు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను మణుగూరు డిఎస్పి వంగ రవీందర్ రెడ్డి తో కలిసి ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సురేష్ కలిశారు.



# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపట్టాలి: జిల్లా కలెక్టర్ జితేష్

**భద్రాద్రి బ్యూరో, మహా:** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అందుకు రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ గురువారం ఐడీఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కట్టుబాటుగా పాటించాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ వినియోగించాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదనే అంశంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రతా సందేశాలతో కూడిన బ్యానర్లు పోస్టర్లు ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ సమర్థవంతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా ఆర్టీఏ అధికారి జోషి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మనోహర్, వెంకట పుల్లయ్య, రవాణా శాఖకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి




**భద్రాద్రి బ్యూరో, మహా:** బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడంతో పాటు కంపెనీ అభివృద్ధికి తోడ్పడాలని సింగరేణి ఉద్యోగులకు కార్మికులకు సింగరేణి డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనా రాయణ, కే.వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా కార్పొరేట్ పరిధి లోని అధికారులకు, ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు, సెక్యూరిటీ డిపార్ట్మెంట్, యూనియన్ నాయకులకు కాంట్రాక్టు కార్మికులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. 202526 ఆర్థిక సంవత్సరములో కంపనీకి నిర్దేశించిన 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని ఇప్పటివరకు 43 మిలియన్ టన్నులు మాత్రమే ఉత్పత్తి జరిగిందన్నారు. మిగిలిన మూడు నెలల కాలంలో అందరి సమిష్టి కృషితో పనిచేసి పనిగంటలను సద్వినియోగం చేసుకొని మన నిర్దేశిత లక్ష్యాలు సాధించడం కోసం ప్రతీ గని కార్మికుడు, సూపర్ వైజర్, అధికారి కృషి చేయాలని తెలిపారు. 2025 సంవత్సరంలో సంస్థ చరిత్రలో ఎన్నడూలేని విధంగా అతి తక్కువ గని ప్రమాదాలు జరిగాయని భవిష్యత్తులో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తితో పాటు రక్షణ సూత్రాలు పాటిస్తూ పాటు 'ప్రమాదరహిత సింగరేణి'గా అవతరించాలని కోరారు.

# కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే పూర్తి

## డిఎంహెచ్ఓ డాక్టర్ తూకారాం రాథోడ్



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కుష్టువ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే పూర్తయినట్లుగా డిఎంహెచ్ఓ డాక్టర్ తూకారాం రాథోడ్ తెలిపారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 18 నుంచి 31 వరకు జరిగిన ఇంటి ఇంటి సర్వే కార్యక్రమంలో 1436 టీమ్లు పాల్గొని 247693 ఇండ్లను సందర్శించి 8,89,635 మంది వ్యక్తులను క్షుణ్ణంగా పరిశీలించి 1708 మంది కుష్ఠు అనుమానితులుగా గుర్తించడం జరిగిందన్నారు. వీరిని ఈ నెల నుండి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యులు ఉప కేంద్రాలలో డీపీఎంఓలు నిర్ధారణ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటివరకు వచ్చినటువంటి అనుమానిత కేసులలో నలుగురిని కుష్టు వ్యాధిగ్రస్తులుగా నిర్ధారించి ముందులు ఇవ్వడం జరిగిందని చెప్పారు. సమాసమాజంలో ఎవరికైనా శరీరంపై రాగి వర్ణంలో లేదా పాలిపోయిన మచ్చలు ఉండి తిమ్మిరిగా గిచ్చిన నొప్పి లేవకుండా ఉన్నటువంటి మచ్చలుగా గుర్తించినట్లయితే వారు తక్షణమే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి అది కుష్టు వ్యాధియా కాదా అని నిర్ధారించుకోవాలని తెలియజేశారు. వ్యాధి ప్రాథమిక దశలో గుర్తించి మందులు వాడినట్లయితే వ్యాధిని పూర్తిగా నివారించవచ్చును అంగవైకల్యాలకు దారి తీయకుండా చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. సమాజంలో ఇంకాకుష్టు వ్యాధిపై అనుమానాలు అపోహలు కలంకాలు ఉన్నాయి కాబట్టి వ్యాధి సోకిన వారు ఇంకా గోప్యంగా ఉండి సమాజంలో వ్యాధిని వ్యాపింప చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి.పుల్లా రెడ్డి, పిజియోతెరపిస్టు జి.భద్రు, మోహన్ డిపియంఓలు తదితరులు పాల్గొన్నారు.

# బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ నూతన సంవత్సర వేడుకలు







**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ చెన్నం హనుమంతరావు ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐ.టీ.సీ కాంట్రాక్టర్ ప్రెసిడెంట్ పాకాల దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంగువ రమేష్, ఐ.టి.సీ కాంట్రాక్టర్ మహేష్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా అతిథులు క్లబ్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ, సమాజంలో విలేకరుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రజల సమస్యలను నిస్పక్షపాతంగా, నిజాయితీతో వెలుగులోకి తీసుకురావడమే జర్నలిస్టుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.మీడియా అనేది ప్రజల స్వరం అని, అధికార యంత్రాంగం మరియు ప్రజల మధ్య వారధిగా విలేకరులు పనిచేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా నిజమైన వార్తలను ప్రజల ముందుకు తీసుకురావాలని క్లబ్ సభ్యులకు సూచించారు. అలాగే, మీడియా సంక్షేమం కోసం ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, చెన్నం. హనుమంతరావు కార్యదర్శి, మాజేటి రామకృష్ణ, ముంతాజ్, రవికుమార్, రాజేష్ రెడ్డి, భరత్ కుమార్, పొగాకు లక్ష్మణ్, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, వంశీ, నజీర్ భాష, సాయి కౌశిక్, సుధీర్, నిజం శివ,, నవీన్, వెంకట్, మడకం లక్ష్మణ్, జీవన్ శౌర్య, పలువురు సభ్యులు పాల్గొన్నారు. నూతన సంవత్సరంలో క్లబ్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# వైభవంగా నూతన సంబురాలు

**నేలకొండపల్లి, మహా :** మండలంలోని వివిధ గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగాపురంతండా లో వరి నాట్లు వేసే కూలీలు పొలాల వద్దనే కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కూలీలు ఈ ఏడాది అంతా కలిసిరావాలని... రైతులు... కూలీలు సంతోషంగా ఉండాలని కోరుతూ... మహిళ కూలీలు సంబురాలు చేశారు. పలు చర్చిలలో తెల్లవారు జామున నుంచే సంబురాలు చేపట్టారు. కోనాయి గూడెం గ్రామంలో కాంగ్రెస్ నాయకురాలు తిగుళ్ల భవాని ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పాకనాటి కన్నారెడ్డి. చెరుకుపల్లి రాజేష్, మందడి నాగశ్రీను, వుల్లోజి ప్రభుదాసు, మేకల ఆర్జున్. చెరుకుపల్లి ఉపేందర్. కొత్తపల్లి నవీన్, తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.<







# కొత్తగూడెంలో మద్యం వ్యాపారం అభివృద్ధి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కొత్తగూడెం కార్పొరేషన్ ముసుగులో మద్యం దందాకు తెరలేపారని జై భీమ్ రావు భారత్ పార్టీ(జెబీపీ)స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ అయితే అభివృద్ధి జరుగుతుందని పెద్ద ఎత్తున నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని ప్రగల్భాలు పలికి ఆవిధంగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా కార్పొరేషన్ పరిధిలో గతంలో ఎన్నడూ లేనివిధంగా కొత్తగూడెం పట్టణంలో రెండు లిక్కర్ మార్ట్ షాపులను పాల్వంచ పట్టణంలో ఒకటి లిక్కర్ మార్ట్ షాపులను ప్రారంభించారని తెలిపారు. సుజాతనగర్ లో జాతీయ ప్రధాన రహదారి పక్కన నాలుగు వైన్ షాపులను ఏర్పాటు చేసి యదేచ్ఛగా మద్యం దందాకు తెరలేపారని ఘాటువ్యాఖ్యలు చేశారు. కార్పొరేషన్ ఏర్పాటు అయితే నాలుగు పరిశ్రమలు వచ్చి యువతకు ఉద్యోగాలు వస్తాయనుకుంటే పరిశ్రమలు రాకుండా వైన్ షాపులు, లిక్కర్ మార్ట్ లు వచ్చాయని దెప్పిపొడిచారు. కార్పొరేషన్ ముసుగులో విచ్చలవిడిగా మద్యం అందుబాటులోకి రావడం వల్ల యువత పెడదారి పట్టే అవకాశం ఉందని అభివృద్ధి అంటే మద్యం అమ్మకాలు కాదని ప్రభుత్వం మద్యం అమ్మకాలపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, నియోజకవర్గ అధ్యక్షుడు నాగుల రవికుమార్, గజ్జల శంకర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు టీజేఎఫ్ అండగా ఉంటుంది

- టియుడబ్ల్యూ జే టిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ
- ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు తిరిగి రెండోసారి ఎన్నిక
- అట్ట హాసంగా న్యూ ఇయర్ వేడుకలు





**ఖమ్మం,మహా:** జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టిజెఎఫ్ అండగా ఉంటుందని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోటి ఆదినారాయణ అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం న్యూ ఇయర్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీజేఎఫ్ )జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు న్యూ ఇయర్ కేక్ ను కట్ చేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం ప్రెస్ క్లబ్ కమిటీ (టీజేఎఫ్) మహాసభ గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన ఎంతటి కష్టం వచ్చినా తమ యూనియన్ అండగా నిలుస్తుందని అన్నారు. ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్లు, హెల్త్ కార్డుల ఇతర జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో పాలక పార్టీలు ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయని, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం చేసే ఉద్యమాలలో తమ యూనియన్ ముందుంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరగబోయే ఆందోళన కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... ప్రెస్ క్లబ్ కమిటీ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో ప్రెస్ క్లబ్ సుందరంగా రూపు దిద్దుకుందని ఇదే సమిష్టి కృషితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు తిరిగి రెండోసారి ఎన్నికగురువారం జరిగిన ప్రెస్ క్లబ్ కమిటీ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ (టీజేఎఫ్) కమిటీ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా కొరకొప్పల రాంబాబు, కోశాధికారి బిక్కీ గోపి తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ముత్యాల కోటేశ్వరరావు, పోన్నెబోయిన పానకాలరావు, వి5 యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్ .వెంకట్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా , మూల జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, దండాల ప్రభాకర్ రెడ్డి, ప్రచార కార్యదర్శులుగా నల్లమోతు శ్రీనివాస్, కూరపాటి నరేష్, పులి శ్రీను, ఈసీ మెంబర్లుగా ఎ .మురళి, లక్ష్మణ్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, శంకర్,అప్పారావు, విశ్వ సేన రవీందర్, రోసి రెడ్డి, శ్రీధర్, రాజేంద్రప్రసాద్ తోపాటు మొత్తం 21 మందితో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందులు ఉపేందర్, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సంతోష్, మహిళ ప్రతినిధి వంగూరి ఈశ్వరి, గోవింద్ ,నాయకులు పెంటి వెంకటేశ్వర్లు, వేణుగోపాల్,నాగరాజు, ఐలయ్య, ప్రసాద్, ఆదినారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**ఖమ్మం,మహా:** భవిష్యత్తులో ఎదురైయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలను సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరపున పోలీస్ సిబ్బందికి, హోంగార్డ్, ప్రజలందరికీ CP సునీల్ దత్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీస్ యంత్రాంగం చేసిన సమిష్టి కృషి ఫలితమే నేడు సంతోషకరమైన వాతావరణంలో వేడుకలు జరుపుకుంటానమని అన్నారు. సమాజ




శ్రేయస్సు కోసం జిల్లా పోలీసు యంత్రాంగం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఏసీపీలు, అర్ఐలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ కమిషనర్ కార్యాలయ మినిస్ట్రీయల్ స్టాఫ్, పాల్గొన్నారు.

# శిక్షణ తీసుకోండి.. ఆర్థికంగా ఎదగండి

భద్రాద్రి కొత్తగూడెం, మహా:వ్యాపార రంగంలో మహిళలు శిక్షణ తీసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షు రాలు జి.మధురవాణి అన్నారు. సింగరేణి కొత్తగూడెం సి.ఈ.ఆర్ క్లబ్లో గత నెల 24 తేదీన ప్రారంభమైన జ్యూట్ బ్యాగ్ మేకింగ్ కోర్స్ శిబిరాన్ని గురువారం ఏరియా సేవా అధ్యక్షురాలు మధురవాణి సందర్శించి వారు నేర్చుకుంటున్న జ్యూట్ బ్యాగ్ తయా రీ కోర్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ జ్యూట్ బ్యాక్ తయారీని శ్రద్ధతో క్రమశిక్షణతో తగిన సమయాలలో నేర్చుకోవాలని కుటుం బాలను ఆ ర్థికంగా



మెరుగుపరుచు కోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా ఈ కార్యక్రమాలను చేపట్టారని ఈ అవకాశాన్ని నిరుద్యోగ మహిళలు సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.



# సీఎం రేవంత్‌కు మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు

**ఖమ్మం మహా:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నూతన సంవత్సర సందడి ఉప్పొంగింది. నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన వేళ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన ఛాంబర్‌లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇద్దరు నేతలు ఆత్మీయంగా కరచాలనం చేసుకుని, కొత్త ఏడాదిలో ప్రజా పాలనను మరింత ఉన్నత శిఖరాలకు చేర్చాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**పినపాక,మహా:** పినపాక ఎంపీడీవో కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు కార్యాలయం సిబ్బంది, సెక్రటరీలతో కలిసి నిర్వహించారు. గురువారం పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు, సూపర్డెంట్ శ్రీనివాసరావు కేక్ కట్ చేసి మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామపంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు, కార్యాలయం సిబ్బంది ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## తహసిల్దార్,ఎంపీఓను సన్మానించిన సీతారాంపురం సర్పంచ్ అనిత




**పినపాక ,మహా:** నూతన సంవత్సరం సందర్భంగా పినపాక తహసిల్దార్ గోపాల కృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు ను సీతారాంపురం సర్పంచ్ కాట బోయిన అనిత, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లతో కలిసి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించారు. అనంతరం సీతారాంపురంలో ఉన్న పలు సమస్యలను ఎంపీఓ తో చర్చించారు. గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## కటిక బీద వర్గాలకు సహాయం అందించాలి



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** నూతన సంవత్సర వేడుకలను అందరూ హంగు ఆర్భాటాలతో నిర్వహించుకోగా కొత్తగూడెం మాజీ మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాల్ మాత్రం తాను నివసించే విద్యానగర్ కాలనీకి చెందిన వృద్ధ, బీద వితంతువులను గుర్తించి గురువారం వారికి నూతన చీరలు, బిర్యానీ ఆహారాన్ని అందించారు. ఏదైనా అత్యవసర సహాయం అవసరమైతే తన శక్తి మేరకు సహాయం చేస్తూ వారికి అండగా నిలవడం జరుగుతుందని డాక్టర్ ప్రభు దయాల్ పేర్కొన్నారు.

## స్త్రీలపై జరిగే హింసను అరికట్టాలి



**సత్తుపల్లి, మహా:** అసమానతలను ఎదుర్కొని మనువాదాన్ని తిప్పి కొట్టాలని సమాన హక్కులకై కలిసి పోరాడాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం( ఐద్వా ) సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి అన్నారు. గురువారం గంగారం గ్రామంలో అన్నపూర్ణ డ్వాక్రా గ్రూపు సభ్యుల జనరల్ బాడీ సమావేశం జక్కంపూడి సరోజినీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జాజిరి జ్యోతి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు, మైనార్టీలు,దళితులు, అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందని, మహిళలు, యువతులపై వేధింపులు, హత్యలు, లైంగిక దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.సంధ్యారాణి, దేవి, మడిచర్ల దుర్గ, మడిచర్ల ఆదిలక్ష్మి, జి.వల్లి, ఆర్.జయలక్ష్మి, సత్య కుమారి,సత్యమ్మ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నోటరీగా పెద్ద బోయిన నరసింహారావు



**సత్తుపల్లి, మహా:** కేంద్ర ప్రభుత్వ నోటరీగా కల్లూరు మున్సిపాలిటీ కి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది పెద్ద బోయిన రామ నరసింహారావు నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. పెద్ద బోయిన నరసింహారావు గతంలో సత్తుపల్లి కోర్టులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విధులు నిర్వర్తించారు. పెద్ద బోయిన కేంద్ర ప్రభుత్వ నియామకం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన పినపాక సర్పంచ్ అలివేలు

**పినపాక ,మహా:** మండల కేంద్రం ,పినపాక గ్రామ సర్పంచ్ అలివేలు లబ్దిదారులకు ఇందిరమ్మ చీరలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అలివేలు, , ఉప సర్పంచ్ బోడ తిరుపతి లను మహిళా సంఘాల నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల నాయకులు, వివోఏల పాల్గొన్నారు.



## ఎస్.జి.ఎఫ్ ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో అన్నదానం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చడమే పరమావదిగా ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్(ఎస్ జీ ఎఫ్) జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఎస్. జీ. ఎఫ్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో గురువారం పంచల నాగభూషణం, నాగమణి దంపతుల కుమారుడు కరుణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కొత్తగూడెం రైల్వే స్టేషన్, ఆర్ టీసీ బస్టాండ్, పోస్ట్ ఆఫీస్ సెంటర్ ల లో దిక్కుమొక్కు లేని వారికి బిచ్చగాళ్లకు అన్నదానం నిర్వహించారు. ఎస్. జి.ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్ సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ జీ ఎఫ్ ఉమెన్స్ గిల్డ్ ప్రతినిధులు లోగాని జ్యోతిరాణి, చుంచు అంజలి, ఎస్ జీ ఎఫ్ సభ్యుడు సిహెచ్.శ్రీనివాసరావు, దాతలు పంచల నాగభూషణం, నాగమణి, అమృత రావు, పాల్, కవిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సారపాకలో నూతన సంవత్సర వేడుకలు




**బూర్గంపహాడ్, మహా:** బూర్గంపాడు మండలం:సారపాక పట్టణంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు మరియు బీపీసీ (BPC) యూట్యూబ్ ఛానల్ ఆవిష్కరణ కార్యక్రమం ప్రెస్ క్లబ్ ఆఫ్ బూర్గంపాడు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు తాళ్లూరి శ్రీహరిబాబు అధ్యక్షత వహించగా, ఐటిసి భద్రాచలం యూనిట్ హెడ్ శైలేంద్ర సింగ్.. ముఖ్య అతిథిగా, మాజీ జడ్పిటిసి సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత. విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బీపీసీ యూట్యూబ్ ఛానల్ లోగోను ఆవిష్కరించి. ఛానల్‌ను అధికారికంగా ప్రారంభించారు.తదుపరి కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు తాళ్లూరి శ్రీహరిబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మూల వెంకటరమణ రెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఆవుల మహేశ్వర రెడ్డి ముఖ్య అతిథులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, సారపాక గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కన్నేదారి రమేష్, సొసైటీ మాజీ చైర్మన్ బిక్కసాని శీను మాజీ ఎంపీటీసీ సభ్యులు వల్లూరి వంశీకృష్ణ ఐటిసి గుర్తింపు సంఘం యూనియన్ నాయకుడు కనకమెడల హరిప్రసాద్, సీపీఎం పార్టీ నాయకుడు బత్తుల వెంకటేశ్వర్లు బీజేపీ పార్టీ నాయకుడు ఏనుగుల వెంకటేశ్వర రెడ్డి ప్రముఖ వ్యాపారవేత్త జలగం చంద్రశేఖర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మంత్రి పొంగులేటి పాలన

## దయాకర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**ఖమ్మం,మహా:** ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అందుతున్న సంక్షేమ పథకాల ఫలాలు నూతన సంవత్సరంలో కూడా ప్రతి అర్హుడికి చేరాలని దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజా పాలనలో రెండేళ్ల కాలంలోనే “మంత్రి పొంగులేటి మార్క్” స్పష్టంగా కనిపిస్తోందని, సొంత నియోజకవర్గం పాలేరుతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇతర నియోజకవర్గాల్లోనూ సంక్షేమ పథకాల అమలులో ఆయన ప్రత్యేక ముద్ర వేశారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా నిల్వలు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం,మహా:** సాగు చేసే రైతులకు సరిపడా యూరియా స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్లకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం మన ఖమ్మం జిల్లాలో 13 వేల 453 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 22 వేల 472 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల



వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారిదృష్టికి తీసుకుని రావాలన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన డాక్టర్ తుమ్మల యుగంధర్



**ఖమ్మం, మహా:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని డాక్టర్ తుమ్మల యుగంధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా డాక్టర్ తుమ్మల యుగంధర్కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో సాగింది.

# టీజీ టెట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీ ఎన్ ఎస్ ఎస్ అమలు




**మహా, ఖమ్మం:** జనవరి 3 నుండి జనవరి 20 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని పరీక్ష కేంద్రాలలో నిర్వహించే టీజీ టెట్పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 7:30 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 బీ ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం ఖమ్మంలో ప్రజా ర్యాలీ

**ఖమ్మం, మహా:** భాష, మతం, కులం, ప్రాంతం, లింగం పేరుతో సమాజంలో పెరుగుతున్న ద్వేష ప్రసంగాలు, ద్వేష నేరాలు దేశ ఐక్యతకు, ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర ముప్పుగా మారుతున్నాయని రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ పేర్కొన్నారు. ద్వేషానికి అడ్డుకట్ట వేయడం దేశ హితం కోసమేనని, రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఆయన స్పష్టం చేశారు.హేట్ స్పీచ్ & హేట్ క్రైమ్స్ నివారణకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉత్తర్వు తీసుకురావాలన్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలో శాంతియుత ప్రజా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, యువత, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న అసత్య ప్రచారం, విద్వేష వ్యాఖ్యలు సమాజంలో విభజనను పెంచుతున్నాయని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. భావప్రకటన స్వేచ్ఛను అడ్డం పెట్టుకుని ద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేశారు. ర్యాలీని ఉద్దేశించి సయ్యద్ సాదిక్ అలీ మాట్లాడుతూ,"రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించింది. ద్వేష ప్రసంగాలు ఆ రాజ్యాంగ ఆత్మను దెబ్బతీస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఈ అంశంపై తీసుకుంటున్న ముందడుగు ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. దేశం బాగు కోసం మీరు ఆలోచిస్తే, దేశ ప్రజలు మీకోసం ఆలోచిస్తారు" అని అన్నారు.ఖమ్మం నగరంలోని ప్రధాన రహదారుల గుండా సాగిన ఈ ర్యాలీ పోలీసు శాఖ సమన్వయంతో ఎక్కడా ఉద్రిక్తతలకు తావు లేకుండా శాంతియుతంగా కొనసాగింది. "వి ద్వేషానికి చోటు లేదు, రాజ్యాంగమే మా దారి", "విభజన కాదు, సమైక్యత కావాలి" వంటి నినాదాలు




ప్రజల్లో చైతన్యం నింపాయి.ఈ ర్యాలీకి జర్నలిస్టులు, న్యాయవాదులు, విద్యావేత్తలు, పౌరహక్కుల కార్యకర్తలు మద్దతు తెలిపారు. హేట్ స్పీచ్‌పై చట్టం అవసరమే అయినప్పటికీ, మీడియా స్వేచ్ఛకు భంగం కలగకుండా, నిజమైన ప్రజాహిత విమర్శలను కట్టడి చేయకుండా స్పష్టమైన మార్గదర్శకాలతో చట్టం అమలవ్వాలని వారు సూచించారు.అలాగే, హేట్ స్పీచ్ & హేట్ క్రైమ్స్ నివారణ దిశగా ముందడుగు వేసిన సిద్దరామయ్య నేతృత్వంలోని కర్ణాటక ప్రభుత్వ చర్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయని వక్తలు పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని గంభీరంగా పరిగణించి ప్రభుత్వ ఉత్తర్వు తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ కార్య క్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక పాలేరు నియోజ కవర్గం బాధ్యులు నజురుద్దీన్ తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు సైదా కూసుమంచి మండల అధ్యక్షులు ఖలీమ్ కొండపల్లి అధ్యక్షులు సుభాని ఖమ్మం రూరల్ అధ్యక్షులు గౌస్ పాషా.. మత పెద్ద ఇమామ్ .అబ్దుల్ ఘని రాజ్యాంగ పరిరక్షణ వేదిక గౌరవ సలహాదారులు సయ్యద్ ఇస్మాయిల్ పెంటూ సాహెబ్. ఇబ్రహీం. అబ్దుల్ ఘని. హుస్సేన్. తదితరులు పాల్గొన్నారు

### మాజీ మంత్రి కేటీఆర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన

# యాంపాటి సందీప్ రెడ్డి

**మహా, పినపాక:** హైదరాబాద్ బంజారాహిల్స్ లోని బిఆర్ఎస్ పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప బిఆర్ఎస్ పార్టీ యువనేత యాంపాటి సందీప రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ కి ఆయన 2 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అలాగే కేటీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు.




# శుభ్రమైన తాగునీరు అందించడమే లక్ష్యం

## అగపేట సర్పంచ్ కొత్త యాకన్న





**దంతాలపల్లి, మహా:** ప్రజలకు శుభ్రమైన తాగునీరు అందించడమే లక్ష్యం అని అగపేట సర్పంచ్ కొత్త యాకన్న అన్నారు.గురువారం ఆగపేట పంచాయతీ ప్రజల దాహార్తి తీర్చే సురక్షిత వాటర్ ట్యాంక్ లోకి దిగి పరిశీలించారు. అనంతరం వాటర్ ట్యాంక్ లో పూడిక తీసే పనులు దగ్గరుండి పరిశీలించి, పంచాయతీ సిబ్బంది చే బ్లీచింగ్ పౌడర్‌తో వాటర్ ట్యాంక్ శుభ్రం చేయించారు.ప్రజలకు రక్షిత మంచినీటిని సరఫరా చేయడమే తమ లక్ష్యమని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది నదిగడ్డ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు. కొమ్ము చిన్న మల్లమ్మ పార్థివ దేహానికి నివాళి అర్పించిన సర్పంచ్, కాంగ్రెస్ నాయకులుగ్రామానికి చెందిన కొమ్ము చిన్న మల్లమ్మ పార్థివ దేహానికి గురువారంసర్పంచ్ కొత్త యాకయ్య ,ఉప సర్పంచ్ కొమ్ము లావణ్య. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి మురళి లు నివాళి అర్పించారు.మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆగ పేట మాజీ ఎంపిటిసి ఎర్రం వెంకట రాములు.2. వా వార్డు సభ్యులు రాంపాక వెంకన్న. కాంగ్రెస్ పార్టీ గ్రామం యూత్ అధ్యక్షులు సెగ్గం నరేష్, కాంగ్రెస్ నాయకులు గుండ గాని వెంకన్న. కట్ల వెంకన్న. చిర్ర శీను. ఇమ్మడి మహేందర్.ఎర్ర రమేష్. కొమ్ము వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పాయంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**పినపాక,మహా:** నూతన సంవత్సర సందర్భంగా మణుగూరు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను మణుగూరు డిఎస్పి వంగ రవీందర్ రెడి తో కలిసి ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సురేష్ కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రథమ స్థానం ఇవ్వాలని కోరారు.

